జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కనిగిరి : పేద ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. గురువారం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో సచివాలయ ఆరోగ్య, వెల్ఫేర్ ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. కనిగిరి పట్టణంలో ఈ నెల 16న తేదీన గార్లపేట రోడ్ లోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని సచివాలయం పరిధిలోని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం హెల్త్ సెంటరీలు కే లక్ష్మి, సమీన, గోస్బీ, వార్డు సంక్షేమ వెల్ఫేర్ కార్యదర్శులు వాసు, మధు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

టీడీపీ నిరసన దీక్షకు సంఘీభావం తెలిపిన 'ఉగ్ర'

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో వైఎస్ఆర్ రోడ్ 15వ వార్డ్ బ్రాక్ పేటనందు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా దీక్ష చేస్తున్న టీడీపీ నేతలు, కార్యకర్తలకు గురువారం మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇన్చార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సంఘీభావం తెలిపారు. ఉగ్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడుపై ఉన్న అక్కసుతోనే జైలుకు పంపారని, వైసిపి కక్ష సాధింపు, అరాచకాలు ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటా మన్నారు. గ్రామాల్లో పర్యటిస్తూ వైసీపీ చేస్తున్న ప్రభుత్వ వంచనను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. ఏ ఆధారం లేకుండా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడం బాధాకరమన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు.

ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండటమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండటమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం లక్ష్యమని సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా గురువారం మండలంలోని రేగులచిలక పంచాయితీలోని సచివాలయ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష పథకంలో భాగంగా పంచాయితీలోని ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎక్కువ మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రామచంద్రరావు, వైద్యురాలు డ్యూటీ, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ప్రతినిధి గౌస్‌బాషా, చెన్నపునాయునిపల్లి సర్పంచి సుబ్బయ్య, పంచాయితీ కార్యదర్శి నాయబ్‌రసూల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ దేవకృపావరం, వైసీపీ నాయకులు సిద్దు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్న మళ్లీ రావాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మా నమ్మకం నువ్వే జగన్ ఎందుకు ఆంధ్రాకు జగన్ కావాలి కార్యక్రమం గురువారం మండల కేంద్రమైన సీఎస్‌పురంలోని వైయస్ఆర్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలోని ఏ రాష్ట్రంలో ఎన్నడూ ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టని పథకాలను మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సామాన్య, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కుల,మత, పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా ప్రవేశపెట్టిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, మండల సచివాలయ కన్వీనర్ తిరుపతిరెడ్డి, మండల వైయస్ఆర్ సీపీ యూత్ అధ్యక్షులు మటేలయ్య, జిల్లా వైసీపీ సంయుక్త కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు రంగనాయకులరెడ్డి, ముత్యాల గురవయ్య, ఎస్‌కె ఖాజా, రమణయ్య, అంబాల చిన్న వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అన్నదానం

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్థానిక సింగరాయకొండ పట్టణమునకు చెందిన కటకం మాధురి అనుపమ పుట్టినరోజు సందర్భంగా గురువారం మండలంలోని పాత సింగరాయకొండ పంచాయితీ పరిధిలో ఉన్న తాతయ్య గిరిజన కాలనీ చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం నిర్వహకులు న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగరాయకొండ పరిసర ప్రాంతాల్లో పట్టణంలోని ప్రజలు తమ ఇంట్లో జరిగే శుభకార్యాలకు ఈ విధంగా చిన్నారులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని కత్తి మాధురి మరియు మాధురి అనుపమ బంధు మిత్రులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

- జడ్పీటీసీ వెన్నా ఇందిరా

విశాలాంధ్ర-తర్లుపాడు : మానవ జీవితంలో ఎంత సంపాదించినా ఆరోగ్యంగా లేనప్పుడు మానవ జీవితం వ్యర్థమని గమనించిన నాటి పెద్దల సూక్తి నేటికీ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆమె గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్న ఉద్దేశంతో ఎంత డబ్బు ఖర్చు అయినా లెక్కచేయకుండా ప్రజల ముఖంలో చిరునవ్వు వెద జల్లాలని సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా యుద్ధ ప్రాతిపదికన ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. మండలంలోని పోతలపాడు గ్రామంలో సర్పంచ్ గాయం శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి వెన్న ఇందిరా హనుమారెడ్డిలు హాజరయ్యారు. ముందుగా జడ్పీటిసి సభ్యురాలు వెన్నా ఇందిరా హనుమారెడ్డిలు, మండల ఉపాధ్యక్షురాలు కే.పుణ్యవతమ్మ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ సభ్యులు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి, వైయస్సార్ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు దూదేకుల పెద్ద మస్తాన్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలి

జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మేరుగు నాగార్జున

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మేరుగు నాగార్జున స్పష్టం చేశారు. ఈ విషయంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఆయన చెప్పారు. జిల్లా సర్వసభ్య సమావేశం గురువారం చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన సౌత్ బైపాస్ సమీపం లోని పాత జడ్పీ సమావేశ మందిరంలో జరిగింది. మంత్రి నాగార్జునతో పాటు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ సి.హెచ్. శ్రీధర్ పాల్గొన్నారు. ఇరిగేషన్, హౌసింగ్, వ్యవసాయ, విద్యా శాఖ, పంచాయతీరాజ్, తదితర శాఖల కార్యకలాపాలపై ఈ సమావేశంలో చర్చించారు. అనంతరం మంత్రి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని రీతిలో డి.వి.టి. ద్వారా ముఖ్యమంత్రివర్యులు రూ.2.35 లక్షల కోట్లను సంక్షేమ కార్యక్రమాల రూపంలో ప్రజలకు పారదర్శకంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఇదే స్ఫూర్తితో ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించడంపైనా అధి కారులు మరింత శ్రద్ధ పెట్టాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా ప్రణాళిక రూపొందించి సమన్వయంతో పనిచేయాలని ఇరిగేషన్, ఆర్.డబ్ల్యు.ఎస్., పబ్లిక్ హెల్త్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నాగార్జున సాగర్ కాలువ నుంచి పల్నాడు. గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు కలిపి 5 టి.ఎం.సి.ల వీటిని విడుదల చేసినందున ఒక్క చుక్క కూడా వృధా కాకుండా తాగు నీటి చెరువులను నింపడంపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఉపాధిహామీ పనులలో ఎలాంటి అవినీతి జరగకుండా చూడాలని డ్వామా అధికారులను ఆయన ఆదేశించారు. వెలుగొండ ప్రాజెక్ట్ రెండో సొరంగంలో మిగిలిన 500 మీటర్ల పనులను కూడా త్వరగా పూర్తి చేసేలా చూస్తామన్నారు. ఈ వెలుగొండ ప్రాజెక్ట్ ద్వారా రిజర్వాయర్కు నీళ్లు ఇచ్చే పనులలో ఎక్కడా అలసత్వం ఉండకూడదని అధికారులకు చెప్పామన్నారు. జడ్పీ చైర్పర్సన్ మాట్లాడుతూ సభ్యులు ప్రస్తావించిన స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చి వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. స్టాండింగ్ కమిటీలలో చర్చించిన అంశాలకు ఈ సమావేశంలో ఆమోదం లభించినట్లు తెలిపారు. ఎం.ఎల్.సి. పి.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చిందన్నారు. టోఫెల్ శిక్షణను జిల్లాలో సక్రమంగా అమలయ్యేలా చూడాలని ఆయన చెప్పారు. బైజూస్ కంటెంట్కు సంబంధించి ట్యాబ్ రిపేర్లను ప్రభుత్వం సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్లకు అప్పగించిందని, ఈ రిపేర్లను వారి చేత చేయించి అన్ని ట్యాబ్లు వాడుకలోకి వచ్చేలా చూడాలన్నారు. ప్రతి పాఠశాలకు ఐ.ఎం.పి. ప్యానెల్ బోర్డులు, స్మార్ట్ టి.వి.లు అందించాలని, అవి కూడా పూర్తి స్థాయిలో వాడుకలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని డి.ఈ.ఓ.ను కోరారు. గిద్దలూరు ఎం.ఎల్.ఏ. అన్నా రాంబాబు మాట్లాడుతూ రాచర్ల, బేస్తవారి పేట మండలాలలోని పాఠశాలలకు అదనపు తరగతి గదుల (ఏ.సి.ఆర్)ను త్వరగా కేటాయించేలా చర్యలు తీసు కోవాలని కోరారు. దీనిపై మంత్రి సురేష్ స్పందిస్తూ ఏ.సి.ఆర్.లు మంజూరైనా పనులు ప్రారంభించని పాఠశాలల నుంచి వీటికి బదలాయించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ పాఠశాలలకు కేటాయించిన ఆర్.ఓ. ప్లాంట్లు పూర్తి స్థాయిలో పనిచేసేలా చూడాలని అధికారులకు చెప్పారు. పలువురు జడ్పీ.టి.సి.లు. ఎం.పి.పి.లు స్థానిక సమస్యలను ప్రస్తావించారు. వీటిపై మంత్రులు స్పందిస్తూ పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాధాన్య భవనాల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని చెప్పారు. ఇప్పటికే పూర్తయిన భవనాలను వినియోగంలోకి తీసుకు రావాలని అధికారులను ఆదేశించారు. పి.డి.సి.సి. బ్యాంకు చైర్మన్ వై.ఎం.ప్రసాద్ రెడ్డి, దర్శి మాజీ ఎం.ఎల్.ఏ. బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి తోడ్పాటుని అందించండి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నూతన కమిటీ తోడ్పడును అందించాలని శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పడిన కమిటీ తొలి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి తోడ్పాటు అందించి రైతులకు ఉపయోగపడాలని అన్నారు. దర్శి కురిచేడు యార్డుల్లో ప్లాట్ ఫారాలు నిర్మాణం చేయాలని అందుకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. దర్శి మార్కెట్ యార్డ్ లో రైతు బజార్ ఏర్పాటుకు ప్రతిపాదన పంపించామని భవనాలకు శంకుస్థాపన చేస్తావని ఆయన అన్నారు. నూతన కమిటీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షకీలా అమీన్ భాష కమిటీ సభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ ని ఘనంగా సన్మానించారు. మాజీఎమ్పి చైర్మన్ కుమిత అంజిరెడ్డి ఏమి రెడ్డి చెన్నారెడ్డి పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ఘోర రోడ్డు ప్రమాదం

- హైవే డివైడర్‌ను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు
- డ్రైవర్‌కు తీవ్ర గాయాలు
- సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు

విశాలాంధ్ర-జరుగుమల్లి : స్థానిక జరుగుమల్లి మండలంకే బిట్రగుంట గ్రామ సమీపాన ఎన్ హెచ్ 16 ఫ్లై ఓవర్ పై వెళుతున్న ప్రైవెట్ ట్రావెల్ బస్సు ఒక గేదెను ఢీకొని అదుపుతప్పి డివైడర్ను బలంగా ఢీకొనడంతో ప్రమాదానికి గురైన సంఘటన గురువారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం తిరుపతి నుండి విజయవాడ వెళుతున్న శ్రీకృష్ణ ట్రావెల్స్ బస్సు కే.బిట్రగుంట ఫ్లైఓవర్ ఎక్కుతున్న క్రమంలో అడ్డం వచ్చిన గేదెను గుద్ది మార్జిన్ సైడ్ ఉన్న డివైడర్ను బలంగా ఢీకొని పైకి ఎక్కి రోడ్డు మీదకి వరగడం వల్ల బస్సు ఒక్కసారిగా ఆగిపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాకపోవడంతో సురక్షిత ంగా బయటపడ్డారు. ఈ క్రమంలో బస్సు డ్రైవర్ బి.గోపికి కాళ్లకు బలమైన గాయాలు అవ్వడంతో హైవే అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ హాస్పటలకు తరలించడం జరిగింది. సమాచారం తెలుసుకున్న జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వర్లు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ప్రయాణికులను సురక్షితంగా వేరే వాహనంలో తరలించడమైనది. అనంతరం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

క్వారీ వర్కర్స్‌కి హామీలేని రాయితీ రుణాలు ఇవ్వాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్

విశాలాంధ్ర-కనిగిరి : క్వారీ వర్కర్స్‌కి హామీలేని రాయితీ రుణాలు మంజూరు చేసి భద్రత కల్పించడంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కనిగిరి దర్శి చెంచయ్య భవన్లో క్వారీ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ ఖాసింవలీ అధ్యక్షతన యూనియన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ కొండ రాయిని అందంగా మలిచి గృహ నిర్మాణానికి అందించేలా చొరవ చూపే కార్మికుల జీవితాలు వెలుగులు లేక అంధకారంలో ఉన్నాయన్నారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో 300 మంది క్వారీ కార్మికులు దేవాంగ నగర్, టకరిపాలెం కాలనీలో సొంత గృహాలు లేక ఉన్న గృహాలకు మౌలిక వసతులు లేక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరక్షరాస్యులైన క్వారీ కార్మికులకు లేబర్ చట్టం ప్రకారం అధికారులు గుర్తింపు కార్డులు ఇచ్చి పని భద్రత కల్పించాలన్నారు. కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు. లేబర్ అధికారులు స్పందించి క్వారీ కార్మికులకు తగిన భరోసా ఇచ్చి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చొరవ చూపాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కనిగిరి నియోజకవర్గ అధ్యక్షులు గుజ్జుల బాలిరెడ్డి, సిపిఐ కనిగిరి మండల కార్యదర్శి జి పి రామారావు క్వారీ వర్కర్స్ యూనియన్ బలోపేతం చేయుటకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ నాజర్, పుట్ట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ల జేబులు నింపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : కేంద్ర ప్రభుత్వం మోడీ విధానాలను చెప్పినట్టు వింటూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల మీద భారంగా పెంచిన కరెంటు చార్జీలను స్మార్ట్ మీటర్ల విధానాలను వ్యతిరేకిస్తూ యర్రగొండపాలెం సీపీఐ పార్టీ ఏర్పాటు చేసిన ప్రజా బ్యాలెట్ ఓట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం మోపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతు న్నారన్నారు. సర్దుబాటు చార్జీల విధానము రద్దు చేయా లన్నారు. ట్రూఅప్ సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపి వేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తున్నాయన్నారు. ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాలు నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6వేల కోట్లు రూపాయలు భారం వేశారని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, నక్కా తిరుపతయ్య, ఆవుల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా బ్యాలెట్ విజయవంతం చేయండి

విశాలాంధ్ర-దర్శి : సీపీఐ, సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ప్రజా బ్యాలెట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ, సిపిఎం నియోజకవర్గ కార్యదర్శులు ఎం రమేష్‌బాబు, టి రంగారావులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక గుజ్జుల సరళ దేవి భవన్ సీపీఐ కార్యాలయంలో కరెంట్ బిల్లులతో జనానికి షాక్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. రమేష్ బాబు, రంగారావులు మాట్లాడుతూ ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీల భారం మోపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేట్ల జేబులు నింపుతున్నారన్నారు. సర్దుబాటు చార్జీల విధానము రద్దు చేయాలన్నారు. ట్రూఅప్ సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపి వేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై ప్రజలకు షాక్ ఇస్తున్నాయన్నారు. ప్రజల కళ్ళు కప్పి గత పది సంవత్సరాలు నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో జనం నెత్తిన తాజాగా 6వేల కోట్లు రూపాయలు భారం వేశారని ఆయన మండిపడ్డారు. గత నాలుగేళ్లలో 25వేల కోట్ల రూపాయలు ప్రజల నెత్తిన భారం మోపారన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.హనుమంతరావు, బికేఎంయు జిల్లా ఉపాధ్యక్షులు జూపల్లి కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఫలితాలలో శ్రీహర్షిణి ప్రతిభ

విశాలాంధ్ర-ఒంగోలు : నాగార్జున యూనివర్సిటీ డిగ్రీ నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. బీ ఎస్సీస్టాటిస్టిక్స్ విభాగంలో కొత్తపల్లి సునీత 873 /900 మార్కులతో మొదటి స్థానాన్ని, కొత్తపల్లి శివ మేఘన 870 /900 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, సాయిబాబా తేజశ్రీ 869/900 మార్కులతో తృతీయ స్థానాన్ని సాధించారు, బీఎస్సీ, బి జెడ్ సి విభాగంలో ముండ్ల రిషిత 977/ 1000, మార్కులతో మొదటి స్థానాన్ని సూరా ధనలక్ష్మి 952/1000 మార్కులతో ద్వితీయ స్థానాన్ని, పాలుగొండ్ల రజిత 944 /1000 మార్పులతో తృతీయ స్థానాన్ని సాధించారు. బిఎస్సి, ఎంపీసీఎస్ విభాగంలో వల్లూరి నవ్యశ్రీ 865/900 సాధించారు.

విద్యార్థి ఉద్యమానికి విప్లవ జేజేలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఐదు దశాబ్దాలుగా విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటాలు కొనసాగిస్తున్న విప్లవ విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ శాస్త్రీయ విద్యా సాధన కోసం, దోపిడీ, పీడన లేని సమాజం కోసం పోరాడుతుందని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ అన్నారు. పీడీఎస్‌యూ 50వ ఆవిర్భావ దినం సందర్భంగా ఒంగోలు నగరం మంగమూరు రోడ్డు జంక్షన్ వద్ద రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ బిగిపిడికిలి జండా ఆవిష్కరించారు. రాజశేఖర్ మాట్లాడుతూ నగ్జల్బరి, శ్రీకాకుళ, గోదావరిలోయ ప్రతిఘటనా పోరాటాల వెలుగులో ఉదయించిన విప్లవ విద్యార్థి సంఘం పీడీఎస్‌యూ అని కొనియాడారు. భూర్జువా, సంస్కరణవాద సంఘాలకు భిన్నంగా పీడీఎస్‌యూ ఏర్పడిందని అన్నారు.

విద్యుత్ సంస్కరణలపై ప్రజా బ్యాలెట్

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రభుత్వం ఏర్పడిన అప్పటినుంచి ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం ఆదేశాలకు లొంగిపోయి జగన్ ప్రభుత్వం అనేక రకాలుగా విద్యుత్తు చార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరుస్తుందని సిపిఐ కొండేపినియోజకవర్గ ఇన్చార్జి కె వీరారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ వద్దవామపక్షాల పిలుపుమేరకు విద్యుత్ సంస్కరణలపై ప్రజా బ్యాలెట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా బ్యాలెట్ ఓట్లు 200 మంది పాల్గొనగా రెండు ఓట్లు మాత్రం విద్యుత్ పై అనుకూలంగా వచ్చాయి 198 ఓట్లు విద్యుత్ చార్జీలు తగ్గించాలని వచ్చాయని పేర్కొన్నారు. అనంతరం కె .వీరారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో వైఎస్ఆర్సిపి విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి వినియోగ దారులు మభ్యపెడుతూ ఎన్నికల్లో గెలవడం జరిగింది. ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తును గత ప్రభుత్వాలు అందిస్తే ప్రస్తుత ప్రభుత్వం వారిపై కూడా విద్యుత్ చార్జీలు మోపిందని ఆయన అన్నారు. విద్యుత్ వినియోగదారులుపై అదనంగా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు విద్యుత్ సుంకం సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి వైయస్సార్సీపి ప్రభుత్వం జనాన్ని పీల్చి పిప్పి చేస్తుందని ఆయన అన్నారు. ప్రజల కళ్ళు కప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీలు భారం పెంచారని, రానున్న స్మార్ట్ మీటర్లతో మరో ముప్పు ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులను దోసి కార్పొరేట్ జేబులు నింపుతున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలకు వ్యతిరేకంగా విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయని దీనికి ప్రజలందరూ విద్యుత్తు బారాలను ప్రతిఘటించాలని అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి టి రాము. సిపిఐ న్యూ డెమోక్రసీ నాయకులు కే నాంచార్లు. అంబేద్కర్ కమిటీజేఏసీ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు ప్రజాసంఘాల కన్వీనర్ కృష్ణయ్య ఎన్ఆర్పి నాయకులు సుల్తాన్. మండల సిపిఐ కార్యదర్శి బాలాజీ రెడ్డి. జాకీర్ హుస్సేన్ సుల్తాన్ భాష అల్లు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

లేఅవుట్లలో వేల మంది పేదలకు సొంతింటి కల సాకారం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : సకల సౌకర్యాలతో ఏర్పాటు చేసిన లేఅవుట్లలో వేల మంది పేదలకు సొంతింటి కల సాకారం కావడం చరిత్రాత్మకమని మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లం. పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో పట్టాలు పొంది, నిర్మాణం పూర్తయిన 7,43 లక్షల ఇళ్లకు గృహప్రవేశం రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని కాకినాడ జిల్లా సామర్లకోటలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. దీనికి అనుబంధంగా చీమకుర్తి. మండలం కె.వి.పాలెం లేఅవుట్లో నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమంలో మంత్రి నాగార్జునతో పాటు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీ ఛైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఎం.పి. మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని నిర్మించిన శిలా ఫలకాన్ని, జగనన్న కాలనీ ప్రవేశ ద్వారాన్ని (ఆర్చ్) అతిథులు ఆవిష్కరించారు. అనంతరం పూర్తయిన ఇళ్లలోకి రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందేలా ముందు చూపుతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు. చదువు, ఆరోగ్యంతో పాటు పేదలకు స్థిరాస్తి రూపంలో పక్కా ఇళ్లు. ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా పరిపాలన అందిస్తూ నవ సమాజానికి ముఖ్యమంత్రి నాంది పలికారని ఆయన అన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో ఈ దిశగా పరిపాలన సాగుతుండడంతో నేడు దేశం మొత్తం ఏ.పి. వైపు చూస్తోందని పేర్కొన్నారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ కనీవినీ ఎరుగని రీతిలో లక్షల సంఖ్యలో పేదలకు సొంతింటి కలను ముఖ్యమంత్రి సాకారం చేశారని అన్నారు. మార్కెట్ ధర కన్నా తక్కువ ధరకు ముడి సరుకు సరఫరా చేయడంతోపాటు ఇళ్ల నిర్మాణంలోనూ లబ్ధిదారుల స్తోమత, అభీష్టం మేరకు వివిధ ఆప్షన్లను వారికి ఇచ్చామన్నారు. అక్కా చెల్లెమ్మలపై ప్రేమతోనే ముఖ్యమంత్రి ఇవన్నీ చేస్తున్నారని మంత్రి చెప్పారు. కరోనా వంటి క్లిష్ట ఆర్థిక పరిస్థితులలోనూ పేదలకు లబ్ధికలిగించే పథకాలను ముఖ్యమంత్రి కొనసాగించారని ఆయన వివరించారు. చీమకుర్తి నగర పంచాయతీలో మురుగు కాల్వల నిర్మాణానికి రూ.2 కోట్లను మంజూరు చేస్తామని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. ఎం.పి. మాట్లాడుతూ పక్కా ఇంటితో పాటు పేదల మౌలిక అవసరాలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. పండుగ వాతావరణంలో లక్షల సంఖ్యలో ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా గృహ ప్రవేశ కార్యక్రమాలు చేపట్టడం సంతోషదాయకమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన అన్నారు.

ప్రజలకు షాకిస్తున్న విద్యుత్ బిల్లులు

విశాలాంధ్ర-పామూరు : ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణలతో బిల్లులు ప్రజలకు షాక్ ఇస్తున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నారు. గురువారం స్థానిక మమ్మీ డాడీ సెంటర్ సిపిఐ సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులపై ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. మొత్తం 305 మంది బ్యాలెట్‌లో పాల్గొనగా విద్యుత్ సంస్కరణలకు సంస్కరణలకు 305 మంది వ్యతిరేకంగా, 8 మంది అనుకూలంగా ఓటింగ్ లో పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు మోయలేని భారముతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే పెంచిన చార్జీలను అప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి, సిపిఐ మండల కార్యదర్శి పోతుల ప్రభాకర్, ఏఐటీయూసీ నాయకులు పాలపర్తి మస్తాన్ రావు, వజ్రాల సుబ్బారావు, ఆకుల మోహన్‌రావు, సునీల్ పాల్గొన్నారు.

సచివాలయాల పనితీరు భేష్

విశాలాంధ్ర-పామూరు : కేరళకు చెందిన శ్రీ రిష బృందం గురువారం స్థానిక పంచాయతీ, సచివాలయాలను సందర్శించింది. పంచాయతీ, సచివాలయల ద్వారా అందుతున్న పౌర సేవలను తెలుసుకున్నారు. జిల్లా కోఆర్డినేటర్ రమేష్ బాబు, డిఎల్‌పిఓ శోభన్ బాబు, యుఓఆర్‌డి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి వి.బ్రహ్మానంద రెడ్డి. జూనియర్ అసిస్టెంట్ జి రత్నకుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 618 మందికి వైద్యం

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద ఇర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 618 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని తహసీల్దార్ ఎంపీడీవో కే ప్రవీణ్ కుమార్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పూర్తిస్థాయిలో వైద్య పరీక్షలు చేయించుకోవడం వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు వైద్య ఆరోగ్య సిబ్బంది ఎంపీపీ అత్యాల జఫన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం సింగిల్ విండో చైర్మన్ ఫోన్ జయరామిరెడ్డి, మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి,ఎంపీటీసీ సభ్యులు మైలా రమణమ్మ సర్పంచ్ పోలం లక్ష్మీదేవి సచివాలయ కన్వీనర్ చెన్నారెడ్డి ఓంకారంరెడ్డి గుర్రం మాల్యాద్రి గోపిరెడ్డి నరసింహం రెడ్డి లింగాలదిన్నే నరసింహ రెడ్డి చల్లా సుబ్బారాయుడు నల్లబోతుల సురేష్ పాల్గొన్నారు.

ఈద్గా స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ సేతు మాధవన్

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని తుమ్మలచెరువు గ్రామ ముస్లింలకు సంబంధించిన ఈద్గా స్థలాన్ని కొందరు అగ్రకులాలకు చెందిన వారు అక్రమ పట్టాలు పొంది వారు స్వాధీనం చేసుకున్నారని గత కొంతకాలం నుండి గ్రామ ముస్లిం సోదరులందరూ సమీకంగా కలిసి మార్కాపురం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, ఆశ్రయించడం జరిగింది. దీంతో ఆయన గ్రామ ముస్లిం సోదరులతో కలిసి గతంలో కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట, కార్యాలయంలో, అనంతరం తర్లుపాడు మండల కేంద్రమైన స్థానిక బస్టాండ్ సెంటర్లలో అనేక పోరాటాలు సలిపిన వైనం పాఠకులకు విధితమే. దీంతో నేటికీ మార్కాపురం డివిజన్ సబ్ కలెక్టర్ సేతు మాధవన్ ఆధ్వర్యంలో దురాక్రమనకు గురైన ఈద్గా స్థలాన్ని, స్మశాన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ వ్యవహారంపై ఇన్ని రోజులు గడిచినప్పటికీ ఎలాంటి చర్యలు ఆక్రమణదారులపై తీసుకోకపోవడంపై, తమ దృష్టికి తీసుకురాక పోవడానికి కారణం ఏమిటి అని మార్కాపురం డివిజన్ సబ్ కలెక్టర్ సేతు మాధవన్, తర్లుపాడు మండల రెవెన్యూ తహసిల్దార్ అబ్దుల్ హమీద్, వీఆర్వో కిషోర్, సచివాలయం సర్వేయర్ ఆచారి, వీఆర్ఏలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో ఈ సమస్యపై సమగ్రమైన విచారణ జరిపి తగిన న్యాయం చేకూరుస్తానని ముస్లిం సోదరులకు సబ్ కలెక్టర్ హామీ ఇవ్వడం జరిగింది.

సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మహిళా సంక్షేమమే లక్ష్యంగా సంఘాల బలోపేతానికి వైకెపి సిబ్బంది గ్రామ సంఘ ప్రతినిధులు కృషి చేయాలని ఏరియా కోఆర్డినేటర్ వసుంధర దేవి అన్నారు స్థానిక వైకెపి కార్యాలయంలో గురువారం వివోఎలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ క్రమం తప్పకుండా సంఘ, గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. సిఐఎఫ్, ఉన్నతి, స్త్రీనిధి, సి ఆర్ ఎఫ్, రికవరీలు 100% వసూలు చేయాలన్నారు. వైయస్సార్ ఆసరా, 0 వడ్డీ ఎంత వచ్చింది తెలియజేయాలన్నారు. ప్రభుత్వ పథకాల గురించి సభ్యులకు తెలియ జేయాలన్నారు. పొదుపు ఎంత ఉంది, అప్పు ఎంత ఉందితెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఎం హను మంతరావు, హెచ్డి ఏపీఎం డి ఆదిశేషు, సీసీలు మోహనరావు, గురవయ్య పాల్గొన్నారు.

విద్యుత్ భారాలను ప్రతిఘటించండి

ప్రజా బ్యాలెట్‌ను నిర్వహించిన వామపక్ష పార్టీలు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా బ్యాలెట్‌లో అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రజలు విద్యుత్ సంస్కరణలను స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రతిఘటించాలని వామపక్ష పార్టీలు పిలుపు నిచ్చాయి. గురువారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యా లయం వద్ద విద్యుత్ సంస్కరణలు వ్యతిరేకిస్తూ ప్రజా బ్యాలెట్ నిర్వహిం చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయ, సిపియం జిల్లా నాయకులు చీకటి శ్రీనివాస్‌రావు, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి డివిఎన్ స్వామి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకురాలు పి.పద్మ మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీలు ప్రజలకు షాక్ కొడుతున్నాయని పెరిగిన బిల్లులతో జనం గగ్గోలు పెడుతున్నారన్నారు. ప్రజల కళ్ళు కప్పి దొడ్డి దారిన సర్దుబాటు చార్జీలు అనేక రకమైన అడ్డగోలుగా చార్జీలు పెంచుతున్నారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి 2022 విద్యుత్ విద్యుత్ సంస్కరణను రాష్ట్ర ప్రభుత్వం తూచా తప్పకుండా అమలుపరుస్తూ ప్రజలు నడ్డి విరుస్తుందని అన్నారు. గత పదిఏళ్ల నుంచి వాడుకున్న కరెంటుకు బిల్లులు కట్టిన మళ్లీ కట్టాలని ఆరువేల కోట్ల రూపాయలు భారం వేశారుమాట తప్పిన జగన్ ప్రభుత్వం సామాన్యులను దోచి కార్పొరేటర్ జేబులు నింపుతున్నాయి అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకుస్మార్ట్ మీటర్లు బిగించి ఉచిత విద్యుత్తుకు ఎసురు పెట్టబోతున్నారన్నారు. చిరు వ్యాపారులకు రేట్లు విపరీతంగా పెంచుతూ వ్యాపార సంస్థలు పరిశ్రమలపై వినుభారం మోపుతున్నారు అన్నారు. అంతేకాకుండా మళ్లీ యిప్పుడు ప్రతి ఇంటికి షాపుకు స్మార్ట్ మీటర్లు పెట్టబోతున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో విద్యుత్ వారాలు మోయలేమని ప్రజల గగ్గోలు పెడుతున్న క్రు కాల్చి వాత పెట్టిన సందర్భంగా ఉందన్నారు. విద్యుత్ భారాలు తగ్గించాలని, విద్యుత్ సంస్కరణలను ఆపాలని, స్మార్ట్ మీటర్లు ఏర్పాటును వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీలు చేపట్టిన విద్యుత్ ప్రజా ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి పివిఆర్ చౌదరి, సిపిఎం నగర కార్యదర్శి జి రమేష్, సిపిఐజిల్లా నాయకులు ఉప్పుటూరు ప్రకాష్ రావు, ఎస్ డి సర్దార్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జి.పిచ్చయ్య, వి.హనుమా రెడ్డిసిపిఎం జిల్లా నాయకులు జి.కొండరెడ్డి, కంకణాల ఆంజనేయులు, కల్పన,తంబి శ్రీను, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఎస్.లలిత కుమారి, ఎమ్మెస్ సాయి, సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాజశేఖర్, పి.నరసింహారావు పాల్గొన్నారు.

ఐక్యతా విజయపదం జయప్రదం చేయాలి

దళిత ప్రజా సంఘాల కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కన్వీనర్ దార్ల దాని

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రదళితసేన ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రకాశం జిల్లా మాజీ కలెక్టర్ విజయ్ కుమార్ రిటైర్డ్ మాజీ ప్రభుత్వ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐక్యత విజయ పదం కార్య క్రమాన్ని జయప్రదం చేయాలనీ కోరుతూ కరపత్ర ఆవిష్కర్ణం జరిగింది.ఈ సందర్భంగా డిబిఆర్‌సి జిల్లా కన్వీనర్ దార్ల దానీ మాట్లాడుతూ ఈ నెల 16వ తారీకు దర్శి నియోజక వర్గంరాజంపల్లి లోనికి ప్రవేశిస్తుందని ఆయన తెలియ చేసారు.రాష్ట్ర దళితసేన దర్శి నియోజక వర్గ ప్రధాన కార్య దర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పేదరికం నుండి పేద జన విముక్తి కే ధ్యేయంగా ఐక్యమత్యమే ఒక లక్ష్యంగా పవిత్రమైన ఆశయం తో ఐక్యతా విజయపదం యాత్ర ఈ నెల 16వ తేది సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయానికి చేరుతుందని ఆయన తెలియ చేసారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సి ఎస్టీ బిసి, మైనారిటీ, అగ్ర కులాల పేదలు, ప్రజలు, కళాకారులూ, ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాల నాయకులు,అభ్యుదయ వాదులు, పాల్గొని జయప్రదం చేయాలనీ ఆయన కోరారు. ఎస్సి ఎస్టీ బి సి, మైనారిటీ ఐక్య వేదిక, టి డి పి దర్శి నియోజక నాయకులు రాచపూడి మోషే,డి బి ఆర్ సి నియోజక వర్గ కన్వీనర్ నాగమణి, ఇత్తడి నాగేశ్వరరావు,బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ అన్నవరపు వెంకటేశ్వర్లు, దొంతులూరి అంజిబాబు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్కరణలపై ప్రజా బ్యాలెట్

విశాలాంధ్ర-మద్దిపాడు : వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఏర్పడిన అప్పటినుంచి ఇప్పటివరకు మోడీ ప్రభుత్వం ఆదేశాలకు లొంగిపోయి జగన్ ప్రభుత్వం అనేక పర్యా యములు విద్యుత్తు చార్జీలు పెంచి వినియోగదారుల నడ్డి విరుస్తుందని సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు పేర్కొన్నారు. స్థానిక మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద వామపక్షాల పిలుపుమేరకు విద్యుత్ సంస్కరణలపై ప్రజా బ్యాలెట్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పుటూరి ప్రకాశ రావు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో వైఎస్ఆర్‌సిపి విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి వినియోగదారులు మభ్యపెడుతూ ఎన్నికల్లో గెలవడం జరిగింది. ఎస్సీ ఎస్టీలకు ఉచిత విద్యుత్తును గత ప్రభుత్వాలు అందిస్తే ప్రస్తుత ప్రభుత్వం వారిపై కూడా విద్యుత్ చార్జీలు మోపిందని ఆయన అన్నారు. విద్యుత్ వినియోగదారులుపై అదనంగా ఫిక్స్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, సర్ చార్జీలు విద్యుత్ సుంకం సర్దుబాటు చార్జీలు ఇలా రకరకాల పేర్లు పెట్టి వైయస్సార్సీపి ప్రభుత్వం జనాన్ని పీల్చి పిప్పి చేస్తుందని ఆయన అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల కళ్ళ కప్పి దొడ్డిదారిన సర్దుబాటు చార్జీలు భారం పెంచారని, రానున్న స్మార్ట్ మీటర్లతో మరో ముప్పు ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యులను దోసి కార్పొరేట్ జేబులు నింపుతున్నాయన్నారు. అనంతరం విద్యుత్ సంస్కరణ పై ప్రజా బ్యాలెట్ ను నిర్వహించడం జరిగింది. సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ప్రకాశరావు, మండల సిపిఐ నాయకులు నాదెండ్ల వెంకటేశ్వర్లు, పావులూరి అంజయ్య, సిపిఎం జిల్లా నాయకులు షేక్ మాబు, కాలం సుబ్బారావు, ఉబ్బాఆదిలక్ష్మి, మండల సిపిఎం నాయకులు ఉబ్బా వెంకటేశ్వర్లు, కనపర్తి సుబ్బారావు, కాకుమాను సుబ్బారావు, వెంకటరామిరెడ్డి ఉషా, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బ్రో ది అవతార్

విశాలాంధ్ర - ఒంగోలు : ఆసక్తికరమైన సీరియల్స్ తోపాటు వినోదభరితమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో బ్లాక్ బస్టర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుందని జీ తెలుగు ప్రతినిధి చెప్పారు. మెగా హీరో సాయిధరమ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా, పవర్ స్టార్ పవన్ కల్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన సూపర్ హిట్ సినిమా 'బ్రో- ది అవతార్'ను అక్టోబర్ 15, ఆదివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైందన్నారు. ఈ సందర్భంగా పవర్ స్టార్ అభిమానులను సర్ ప్రైజ్ ప్లాన్ చేస్తూ జీ తెలుగు హైదరాబాద్ లోని నక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా వద్ద అక్టోబర్ 10, మంగళవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో యాభై నాలుగు అడుగుల పవన్ కల్యాణ్ భారీ కటౌట్ ఆవిష్కరించిందన్నారు. కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా థియేటర్లలో విడుదలైన బ్రో ప్రేక్షకులను మెప్పించి సూపర్ హిట్స్ టాక్ అందుకుందని, ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు సముద్రఖని రూపొందించారని, పవన్ స్టార్ పవర్ ప్యాక్డ్ యాక్టింగ్తో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైందని చెప్పారు.

జగనన్న సురక్షతో జనం సంతోషం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, అన్ని వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం మందులు కూడా ఉచితంగా ఇస్తారని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జమ్మనపల్లి, కోల భీమునిపాడు, కె. కొత్తపల్లి, గ్రామలలో ఎంపీడీవో చందన ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని ఉద్దేశంతో జగనన్న ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టాడని సూచించారు. గ్రామ సర్పంచ్ దండా వెంకటేశ్వరరెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయం సిబ్బంది, వైద్యాధికారులు జె రోహిత్ నాయక్, డి హరీష్ రావు, యస్ డేవిడ్, బి ప్రసన్న రాణి పాల్గొన్నారు.

15న జిల్లా సర్పంచుల సంఘం సమావేశం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రకాశం జిల్లా సర్పంచుల సంఘం కార్యవర్గ సమావేశం అక్టోబర్ 15వ తేది ఆదివారం ఒంగోలు సంతపెటలోని పంచాయితీరాజ్ అతిథి గృహంలో ఉదయం 11 గంటలకు జరుగుతుందని సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీర భద్రా చారి తెలిపారు. గురువారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సర్పంచుల సమస్యలపై సమగ్రంగా చర్చ జరుగుతుందని,ముఖ్యంగా ప్రభుత్వం,పంచాయితీ అధికారులు పి.ఎఫ్.ఎం.ఎస్ విధానానికి వ్యతిరేకంగా సర్పంచుల ప్రమేయం లేకుండా ఆర్థికసంఘం నిధులు డ్రా చేస్తున్న విషయం తోపాటు, జలజీవన్ మిషన్ పనుల తీరు, పెండింగ్ బిల్లులు, 15 నెలలుగా గౌరవ వేతనం చెల్లింపులు లేని స్థితి, ఉపాధి హామీ పనుల నిర్వహణ తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. కావున జిల్లా సంఘం కార్యవర్గం సభ్యులు తప్పక హాజరు కావాలని వీరభద్రాచారి కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీనివాస్, ప్రసాద్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్యాస్ట్ వైజ్‌గా 120 ఓట్లకు ఒక కార్యకర్త

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు గురువారం మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నందనవనం, గాయంవారిపల్లి, సీతారాంపురం,వేములపాడు, మహమ్మదాపురం, ముప్పాళ్లపాడు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ క్యాస్ట్ వైట్‌గా 120 ఓట్లకు ఒక కార్యకర్తను నియమించి బాబుకు నేను తోడుగా అనే పాంప్లెట్‌ను టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి చేతుల మీదుగా టీడీపీ కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కందుల వెంకట సుబ్బారెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,దేవిరెడ్డి రాజారామిరెడ్డి మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్‌ల కొరతతో అంధకారం

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణంలోని కొంగలవీడు వెళ్లే ప్రాంతంలో నిన్న సాయంత్రం 6 గంటలకు ట్రాన్స్ఫార్మర్ కాలి పోయి కరెంటు నిలిచి పోయింది. గిద్దలూరులో ట్రాన్స్ఫార్మర్‌ల కొరతతో మార్కాపురం నుండి తేవాల్సి ఉంది. గిద్దలూరు పట్టణంలో ఏఈ లేనందున సదరు సబ్ స్టేషన్ ఏడిఈ పర్యవేక్షణలో ఉంది. అయితే ఏడీఈ నివాసం నర్సరావుపేట పేట కావడం వల్ల ఆయన నర్సరావుపేట నుండి గిద్దలూరుకు రాకపోకలు జరుపుతూ సమస్యలు తీర్చడానికి ఆయనకు సమయం సరిపోవడం లేదని విద్యుత్ వినియోగదారుల నుండి విమర్శలు వెల్లువెత్తాయి. సదరు ఏడీఈ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని భాధితులు వేడుకుంటున్నారు.

పేదల ఆరోగ్యానికి సీఎం జగన్ భరోసా

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదల ఆరోగ్యానికి సీఎం జగన్మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని జెడ్పిటిసి యాదల రత్న భారతి అన్నారు. గురువారం మాచవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును జడ్పిటిసి డాక్టర్ యాదల.రత్నభారతి పరిశీలించారు.పేదల ఆరోగ్యానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి భరోసా కల్పిస్తున్నారని,పేద వారందరికీ కార్పొరేట్ వైద్యం అందిస్తున్నారని డాక్టర్లను,వైద్య సిబ్బందిని, అభినం దించారు. మందులు, టెస్టులు, పరిశీలించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు ఇంటి వద్ద వైద్యం అందిస్తు న్నారని, కంటి సమస్య ఉన్నవారికి వైద్యుల వద్దకు తీసుకెళ్లి వైద్య సలహాలు అందించారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సురక్షంగా ఉండేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రతి పేదగడపలో జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిస్తున్నారని ఇదే వైద్యం ప్రైవేటు హాస్పిటల్ కు వెళ్తే 2000 అయ్యే ఖర్చును, నేడు ఇంటిముందే ఉచితంగా చేయడం సీఎం జగన్మోహన్ రెడ్డికి పేదలపై ఉన్న అభిమానం ఇట్టే తెలిసిపోతుందని ఆమె అన్నారు.ప్రతి ఒక్కరు మెడికల్ క్యాంపులో పాల్గొని, మందులు టెస్టులు చేయించుకుని చిరునవ్వుతో ఇంటికి వెళుతున్నారన్నారు.

'నా మట్టి నా దేశం' ఐక్యతా ర్యాలీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల కేంద్రమైన నాగులుప్పలపాడులో గురువారం నా మట్టి నా దేశం ఐక్యత ర్యాలీని నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామపంచాయతీలో సేకరించిన మట్టిని కలశంలో నింపి దేశ రాజధాని ఢిల్లీకి పంపించే కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి జడ్పిటిసి యాదల రత్న భారతి ఎంపీడీవో జయమణి తహసిల్దార్ సుజన్ కుమార్ ఎంఈఓ రవి, ఏపీఓ రవికుమార్ అధికారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరెంట్ బిల్లులు సర్దుబాటు ప్రజలకు భారం

విశాలాంధ్ర నాగులుప్పలపాడు: ప్రభుత్వం అవలంబిస్తున్న కరెంట్ బిల్లుల సర్దుబాటు కార్యక్రమం ప్రజలకు భారంగా మారనుందని సిపియం జిల్లానాయకులు పేర్కొన్నారు గురువారం కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అవలం భిస్తున్న విద్యుత్ భారాలను వ్యతిరేకిస్తూ సిపియం ఆద్వర్యంలో అక్టోబరు 6నుండి 16వరకు వాడలా వాడలా నిర్వహిస్తున్న ప్రచారంలో భాగంగా మండలకేంద్రమైన నాగులుప్పలపాడులో ప్రజాబ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో 49మంది ఓటింగ్ లో పాల్గొన్నారు 49మంది భారాలకు వ్యతిరేకంగా ఓటు వేసారు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కళ్ళు కప్పి దొడ్డిదారిన సర్దుబాటు పేరుతో ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిపియం మండలకార్యదర్శి టి శ్రీకాంత్ ,జి బసవపున్నయ్య, ప్రభుదాస్ కె శ్రీను, అంకమ్మ పాల్గొన్నారు.

ప్రగతి రథసారధి సీఎం జగన్మోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తున్న రాష్ట్రాన్ని ప్రగతి పదములో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అందరం మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ అన్నారు. గురువారం హనుమంతునిపాడు మండల పరిధిలోని దొడ్డిచింతల, సీతారాంపురం పంచాయతీ నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునే సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు.అనంతరం నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాల పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి,మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసులురెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,సానికొమ్ము మధుసూదన్ రెడ్డి, ఆదినారాయణరెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇన్చార్జ్ కస్తాల బాలాజీ,మండల మహిళా అధ్యక్షురాలు కస్తాల బేబీ,వైస్ ఎంపీపీ శోభ,తదితర దొడ్డిచింతల,సీతారాంపురం వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు అన్ని అనుమతులు తప్పనిసరి

విశాలాంధ్ర-పామూరు : రవాణా రంగ కార్మికులకు అన్ని అనుమతులు తప్పనిసరిగా ఉండాలని సిఐ కే శ్రీనివాసరావు అన్నారు. గురువారం రవాణా రంగ కార్మికుల అవగాహన సదస్సు జరిగింది. అవగాహన సదస్సులో సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆటో, టాటా మ్యాజిక్, బ్యాటరీ ఆటోలకు పర్మినెంట్ కాగితాలు, డ్రైవింగ్ లైసెన్సులు, తప్పనిసరిగా కలిగి ఉండాలని, ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడకుండా ప్రజలకు సహకరించాలన్నారు. ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ తోటి డ్రైవర్ల ఐకమత్యంతో వివాదాలు లేకుండా మెలగాలని, సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సదస్సులో సిఐటియు మండల కార్యదర్శి కె మాల్యాద్రి, ఆటో యూనియన్ మండల అధ్యక్షులు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు పంటలలో తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి ఎండి ఫారుక్ అన్నారు. మండలంలోని పెద ఉల్లగల్లు గ్రామంలో గురువారం వరిలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఉల్లికోడు నివారణకు తొలి దశలో ఫిఫోనిక్కు 10 గ్రాముల గుళికలు వేసుకోవాలని తెలియజేశారు. ఉల్లికోడు ఉధృతికి ఎక్కువగా ఉన్నటువంటి వాటికి క్లోరి ఫైరిపాస్ 500 మిల్లి గ్రాములు పిఫోనికు 400 మిల్లి గ్రాములు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆంజనేయులు, తిప్పే స్వామి, గిరిబాబు, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కస్తూర్బా విద్యార్థినిలు

విశాలాంధ్ర-పామూరు : ఈ నెల 7, 9 తేదీలలో మదనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక జరిగింది. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయానికి చెందిన 10వ తరగతి విద్యార్థునిలు ఎస్ స్రవంతి, ఎం మానస, ఏ. యామిని, ఇంటర్మీడియట్‌కి చెందిన కె.హేమలత బి.అనుష్కలు ఫుట్ బాల్ ఎంపిక య్యారు. అలాగే ఈనెల ఆరవ తేదీన సింగరాయకొండ జూనియర్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి షటిల్ బాల్ పోటీలకు ఇంటర్మీడియట్ కి చెందిన ఎం మానస మానస ఎంపికయ్యారు. గురువారం కస్తూర్బా గాంధీ విద్యాల యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలను, వ్యాయామ ఉపాధ్యాయురాలు వై సుజాతను ప్రిన్సిపాల్ టి సజన అభినందించారు.

జగనన్న సురక్ష పేదలపాలిట వరం

విశాలాంధ్ర-టంగుటూరు : జగనన్న సురక్ష పేదలపాలిట వరం అని స్థానిక తహశీల్దార్ సంజీవరావు అన్నారు. గురువారం మండలంలోని మర్లపాడు గ్రామంలో గ్రామ సర్పంచ్ పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం హైస్కూల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అనేక మంది రోగులు వైద్యపరీక్షలు నిర్వహించుకొని ఉచితంగా మందులు పొందారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి అనారోగ్య సమస్య ఉన్నా వెంటనే జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అనంతరం గ్రామంలోని పలువురు పరీక్షలు చేయించుకొని మందులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశోక్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ఎస్‌టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కే వీరయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రం అయినా దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతూ దోర్నాల మండలంలోని పాఠశాలలో విద్యార్థులకు విద్య కుంటుపడుతుందని, ఇందుకు కారణం పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడమే అని, దోర్నాల గవర్నమెంట్ హై స్కూల్ నందు 42 పోస్టులు ఖాళీలు ఉంటే, కేవలం 15 మంది ఉపాధ్యాయులు,మాత్రమే పనిచేస్తున్నారని, 1210 మంది ఉండే విద్యార్థులు ఉండే ఈ పాఠశాలలో. కేవలం 15 మంది ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారని, అలాగే మండలంలోని నల్లగుంట్ల, వై చర్లపల్లి ఉపాధ్యాయులు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వెంటనే ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని ఎస్‌టీయూ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు కే వీరయ్య ప్రభుత్వ డిమాండ్ చేశారు. మండలంలోని కొంతమంది ఉపాధ్యాయులు ఎస్టియు సభ్యత తీసుకోవడం జరిగిందని తెలియజేశారు. ఎం కాశయ్య, ఏ.మహేంద్ర, గాలెయ్య, పి.బాలయ్య పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పెదారికట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించినట్లు గొట్లగట్టు వైద్యాధికారి బి పృథ్వీరాజ్ తెలిపారు. ఈ శిబిరంలో ఒంగోలు రిమ్స్ వైద్యులు గైనకాలజిస్ట్ హైందవి జనరల్ ఫిజీషియన్ శ్రీనివాస్ కొనకనమిట్ల వైద్యాధికారిణి సురేఖలు 642 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు వారిలో 178 మందికి కంటి పరీక్షలు 42 మందికి ఈసీజీ షుగరు బిపి తదితర పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పృథ్వీరాజ్ మాట్లాడుతూ జగనన్న జగనన్న ఆరోగ్య సురక్ష సురక్ష వైద్య శిబిరాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసు మూర్తి ఎంఈఓ 2 బరిగా నరసింహారావు మండలదివ్యాంగుల విభాగం అధ్యక్షుడు ముసుము బాలచంద్రుడు సిహెచ్వోలు హెల్త్ సూపర్వైజర్లు ఆరోగ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలించిన జిల్లా అధికారి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని గ్రామ వార్డు సచివాలయ జిల్లా అధికారిని ఉషారాణి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ప్రతి ఒక్కరూ వైద్య శిబిరాలకు వెళ్లి ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యులు గ్రామీణ ప్రాంతాల్లోని ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాలకు వెళ్లి వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల లోని ప్రజలకు పూర్తిస్థాయి ఆరోగ్యం చేకూ రాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష పథకం రూపొందించారన్నారు.